Regd No. N. 45 / M. 3813

గోలకొండ
కవులసంచిక
చందాదారులకు
౧ రూపాయి
మేనేజరు,
గోలకొండ పత్రిక
ట్రూప్‌బజారు,
హైదరాబాదు-దక్కన్.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైదరాబాద
నిజాంరాష్ట్ర
పరిపాలనము
గోలకొండ బుక్‌డిపో
ట్రూప్‌బజారు,
హైదరాబాదు.

సంపుటము ౧౨

హైదరాబాదు - దక్కన్ ౨౦ ఫర్వరి ౧౩౪౭ఫ.
శా.శ.౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర మాఘ బ॥ ౭ సోమవారము

సంచిక [illegible]

వైస్రాయిచర్య అనవసరం

మనము

విషమపరిస్థితి

నెదుర్కొనుచున్నాము

జవహర్లాలు సుభాసుబోసుల హెచ్చరికలు

కాంగ్రెసు విషయనిర్ణయ సభా సమావేశము

ఫెడరేషనును గూర్చి తీవ్ర చర్చ

ఫెడరల్ అసెంబ్లీకి సంస్థాన ప్రతినిధుల నెన్నుకొన్నను, సంపూర్ణ స్వాతంత్ర్యము వచ్చువరకు ఫెడరేషనులో చేరరాదు

—మసాని

సంస్థాన ప్రజలు కూడ సామ్రాజ్య తత్వమునకు ప్రతికూలముగా కాంగ్రెసులో కలసి పోరాడుటకు ఏర్పాటులు చేయవలెను

—అహమద్

హరిపురం ఫిబ్రవరి ౧౮

కాంగ్రెసు మహాసభ స్థాయిసంఘ విషయ నిర్ణయసభకై ప్రత్యేకముగా ఏర్పరచబడిన పెండాలులో మధ్యాహ్నము ౨ గంటలకు సమావేశమైనది. అందరి హృదయములును ఆందోళనతో తహతహపడుచుండెను. ప్రతినిధులెల్లరును కాంగ్రెసురాష్ట్రములలోని మంత్రివర్గము లేమిచేయునోనని ఊహలు పన్నుచుండిరి, అందరుమాత్రము ఏకగ్రీవముగా శ్రీకృష్ణసింహా,పండిత గోవిందవల్లభ పంతుగార్లను ప్రశంసించుచుండిరి.

నివేదికమైన కార్యకారిణీ సంఘసభ్యులు తదితర ముఖ్యనాయకులు కూరుచుండిరి. ముందు వందేమాతరం ప్రార్థన జరిగినది. అచార్య కృపాలినీగారు కలకత్తా కాంగ్రెసు స్థాయిసంఘసభ నిర్ణయములు చదివి వినిపించిరి.

కార్యనివేదిక, అధ్యక్షుని నివేదికలు, జమాఖర్చులు ఆమోదించబడినవి. కార్యదర్శి కిసానసంఘమునుగురించి అన్నమాటలకు అభ్యంతరముగా, స్వామి సహజానందుగారలు ఆక్షేపణ తెచ్చిరి. పండిత నెహ్రూగారు పైవాక్యములు కార్యదర్శి స్వంత అభిప్రాయములు మాత్రమే తెల్పుచున్నవనియు, సభ్యులు దానికి ఆమోదించినట్లుగా తలంచ నక్కరలేదనియు చెప్పిరి.

జవహరలాలు నెహ్రూగారి సందేశము

కాంగ్రెసువారు అందరును ప్రతిష్టంభన విభేదములన్నియు విస్మరించి ధైర్యముగా నెదుర్కొనవలెనని పండిత నెహ్రూగారు తమ అధ్యక్షపదవిని ఒప్పగించుచు చేసిన ఉపన్యాసములో చెప్పిరి. వారింకను ఇట్లుచెప్పిరి:—

"ఇచటచేరిన సభాసదులందరికిని బీహారు ప్రయాగరాష్ట్రమంత్రుల రాజీనామా సంగతి తెలిసియున్నదనుకొందును. ఇపుడు కార్యకారిణీసంఘము దీనినిగురించి యేమినిర్ణయము చేయునో నేను చెప్పదలచుకొనలేదు. ఇది చాల ముఖ్యమైనసమస్య. దీనినిబట్టి మనమెట్లు నిశ్చయించినను, ఏకమత్యముతో నుండవలెను. మనలో మనకు అంతఃకలహములు రాకుండ అందరును కలసి ప్రయత్నించవలెను. మనము భౌతికముగా ఒకపని చేయునపుడు విభేదములు, కలహములు రాకతప్పదు, మనకందరికిచెందిన పెద్దసమస్య పరిష్కరించునపుడు దివియన్నియును మరచిపోవలయును. వ్యక్తిగతాభిప్రాయములను పోటిచ్చినచో మనమేమిపనియు చేయజాలము, మనము గొప్ప విషమపరిస్థితులను ఎదుర్కొనబోవుచున్నాము.

మన మిప్పటి కప్పుడు సర్వసన్నద్ధులమై యుండవలెను. ఈ అవసరము అనుకొన్నదానికంటె కొంచెము త్వరగావచ్చినది. ఇట్టిదివచ్చునని ఒకమాసముకొరకు, పక్షము దినముల క్రితమైనను ఎఱుగను. మనమిపుడు క్రొత్తవాతావరణములో, క్రొత్తపరిస్థితులలో సమావేశమైనాము. మనమందరము కలిసి బ్రిటిషు సామ్రాజ్య తత్వమును ఎదిరించుచు తీవ్ర ప్రతిఘటనము చేయబోవుచున్నాము.

అది అత్యంతము సమీపములోనే యున్నది. బీహారు, ప్రయాగరాష్ట్రమంత్రులు రాజీనామా చేసిరి. ఈ రాబోవు సమరములో ఇపుడు పీఠమలంకరించు క్రొత్త అధ్యక్షుడు నేడుకూడ ఇతరులతో పాటు సాయము చేసెదరు"

అని పండిత నెహ్రూగారు సుభాసుచంద్రబోసు మెడలో త్రివర్ణ ఖాదీహారము వేసిరి.

సుభాషుచంద్రుడు గద్దెనెక్కుట

సుభాసు చంద్రబోసు అధ్యక్షపీఠ మలంకరించగానే కరతాళధ్వనులు మారుమ్రోగెను.

తదనంతరం స్వాగతమునకు సుభాసుచంద్రుడు అందరికి కృతజ్ఞత దెలిపెను, కాంగ్రెసు స్థాయిసంఘ కార్యభారమును అత్యుచ్ఛసామర్థ్యముతో వహించి, కాంగ్రెసుఎడ చూపిన అతులిత భక్తివిశ్వాసములకు వారుచేసిన అపూర్వత్యాగసేవలకు మనమందరము అభినందనలు తెలుపవలెనని బోసు గారనిరి.

సుభాషబోసు గారు పోయిన ౧౮సంవత్సరములనుండి భారత ప్రజలతో సంబంధ[illegible]

కాంగ్రెసు మంత్రుల పరిపాలన బ్రిటిషు అధికారులకు విసుగు కలిగించినది

రాజప్రతినిధి రాష్ట్రపాలనలలో జోక్యము కల్గించుకొనుట అనుచితము, అప్రస్తుతము

గాంధీ మహాత్ముని ప్రకటన

హరిపురము ఫిబ్రవరి ౧౮

బీహారు, ప్రయాగరాష్ట్రపు కాంగ్రెసు మంత్రుల రాజీనామాల విషయమై గాంధి మహాత్ముడు ఈక్రింది ప్రకటన గావించెను.



బీహారు మంత్రులు గావించిన సూచనల విషయమున రాజప్రతినిధి జోక్యము కలుగజేసికొనుట అనుచితముగను, అప్రస్తుతముగను నున్నది. ఇండియా ప్రభుత్వచట్టపు దఫా ౧౨౬ (౫)ను శ్రద్ధతో మరల మరల చదివితిని. భారతదేశమున యెచ్చటనైనను మంత్రుల చర్యలవల్ల శాంతికి ఉపద్రవకరమగు పరిస్థితు లేర్పడినప్పుడు జోక్యము కలుగజేసికొనుటకు అదఫా రాజప్రతినిధికి అధికార మొసగుచున్నది. దేశమునకు క్షేమము కలుగజేయుచున్నామను తప్పు అభిప్రాయముతో దౌర్జన్యపూరితమైన నేరములు చేసిన కొద్దిమంది ఖైదీలను విడుదలచేయుటవల్ల దేశపుశాంతికి ఉపద్రవకరమగు పరిస్థితు లెట్లు ఏర్పడునో నేనూహించజాలకున్నాను.

ఖైదీలు విడుదల చేయబడిన పిమ్మట శాంతిభంగము, అల్లరులు ఏర్పడినచో రాజ ప్రతినిధిగారు జోక్యము కలుగజేసికొనుట ఉచితముగ నుండెడిది, బీహారు రాష్ట్రమునందలి ఆ ఖైదీలు దౌర్జన్యముపై తమకుగల విశ్వాసమును మానుకొనినట్లును విడుదలయైన పిమ్మట చట్టములకు బద్ధులై సామాన్య పౌరులవలె జీవితములను గడుప నుద్దేశించినట్లును, బీహారు ప్రధానిగారు స్పష్టముగ తెలిపిరి. ఇట్టి హామీలను బొందియే బీహారు ప్రధాని ఖైదీలను విడుదలజేయ పూనుకొనెను. రాజప్రతినిధిగారి చర్య నన్ను నిర్భ్రాంతి పరచుచున్నది.

కాంగ్రెసు మంత్రుల పరిపాలనము బ్రిటిషు అధికారులకు విసుగు కలుగజేసినదనియు రాజకీయ ఖైదీల విడుదల ఆవిధమున జోక్యము కలుగజేసికొనుటకు నెపము కలుగజేసినదనియు నాకొక సందేహము కలుగుచున్నది. నా సందేహము నిరాధారమైనచో నేను సంతోషించెదను. కాని వేరువిధముగ రాజప్రతినిధిగారి జోక్యమును గ్రహించుటకు వీలు లేకున్నది. ఈ క్లిష్ట పరిస్థితులు తుద కేవిధమున పరిణమించగలవో ఎవరును చెప్పజాలరు. రాజప్రతినిధి తన నిర్ణయమును ఉపసంహరించుకొన వీలైనచో ఇంతకన్న వాంఛనీయమగు విషయము మరొకటి యుండదు."

డ ఉన్నాననియు, తనయందు చాలలోపములుండుననియు, అందుచేత అందరును పరిపూర్ణ సహకార, ప్రోత్సాహము నొసంగిననే తప్ప తనకొసంగిన మహాపదవికి తగినటు నిర్వహింపలేమనిరి.



"విరమించుచున్న అధ్యక్షులు చెప్పినట్లు మనమొక ప్రశస్త్యమును ఎదుర్కొనబోవుచున్నాము. మనయెడల గొప్పబాధ్యతపడినది. అందుచేతమీరు ఉపన్యాసము సంక్షిప్తముగాజేసి, పని [illegible] జరుగునట్లు నడపుకొందురని విన్నవిం

చుచున్నాను."అనిరి.

శ్రీమతి సరోజినీనాయుడుగారు పండిత నెహ్రూగారి నభినందించుచు "పండిత నెహ్రూగారెల్లప్పుడును అంతర్జాతీయ పరిస్థితులలోనే నిమగ్నులైయుండి, భారతదేశముమాటమరచిరని కొందరు నేరముమోపిరి గాని, వారెన్నడును అట్లభిప్రాయపడలేదనిరి.

సుభాస్ గారికి స్వాగతమిచ్చుచు, బోసుగారియంత పిన్నవయస్కులు వారెన్నడును అధ్యక్షులుగా నుండలేదనియు, దేశ స్వాతంత్ర్యమునకై క్రమశిక్షణపొందిన యువకుని అధ్యక్షాసనమున కాహ్వానించుచున్నా"మనియుననిరి. పటేలుగారును అభినందించిరి.

విషయ నిర్ణయసభ తీర్మానములు

అంతటితో అ. భా. కాం. సంఘసభ విషయ నిర్ణయసభగా మారిపోయినది. అంత అధ్యక్ష ప్రతిపాదితమై స్వరూపరాణి, పార్వతీదేవి. సర్ జగదీశచంద్రబోసు. మణిలాలు కొఠారి, శరత్చంద్ర ఛటర్జీగార్ల మరణములకు సంతాపమును తెలుపుచుట్టి తీర్మాన మామోదించబడెను.

గయిడల్లో నాగా స్త్రీల విడుదల తీర్మానమును మాన బోసుగారే ఉపపాదించిరి. ఈ తీర్మానమామోదించబడెను.


బ్రిటిషుగయానా భారతీయుల నభినందన తీర్మానమునుకూడ బోసుగారే ఉపపాదించిరి. ఈ తీర్మానముకూడ నామోదింపబడెను.

శ్రీ తిరుమలరావుగారి నిర్యాణము

(గోలకొండ విలేఖరి)

బెజవాడ: ఫిబ్రవరి ౧౬

విఖ్యాత ప్రజాసేవకులును, వరంగలుజిల్లా ప్రజానాయకులును అగు శ్రీ మాడపాటి తిరుమలరావుగారు నేడు సాయంత్రము తమ ౫౬వ యేట సర్గస్థులైరి. అవసాన సమయమునందు శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారును, శ్రీ మాడపాటి రామచంద్రరావుగారును, స్వర్గీయుల బంధుమిత్రులును ఉండిరి. శ్రీతిరుమలరావుగారు ఉపచారముకొరకై ఇచటికి వచ్చేసియుండిరి



శ్రీ తిరుమలరావుగారు నిజాంరాష్ట్రాంధ్రదేశమునందు పరోపకారపారీణులని ప్రసిద్ధి వహించియుండిరి. వీరు సుమారు పదిసంవత్సరములు ప్రభుత్వోద్యోగులుగా నుండిరి. ఎఱ్ఱపాలెం శ్రీ మహబూబియా గ్రంథాలయమునకు శ్రీ తిరుమలరావుగారు అధ్యక్షులు. మధిరలో సమావేశమైన నిజాంరాష్ట్ర తృతీయకేంద్రసంఘ సమావేశమునకు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా నుండి మహాసభ విజయమునకై కృషిసలిపిరి. ఆ గ్రోద్యమవ్యాప్తికై స్థాపింపబడిన "ఆంధ్రనిధి"కి గొప్పమొత్తమును అనుగ్రహించిరి. మధిర తాలూకాలోని ప్రతి సత్కార్యమునందును వీరు శక్తికొలది సహాయము చేసిరి.

విదేశములలో భారతీయులగూర్చిన తీర్మానమును, సింహళములో భారతీయుల గూర్చిన తీర్మానమును, జాంజిబారు లవంగముల బహిష్కరణ తీర్మానమును. చీనాజపాను యుద్ధ తీర్మానమునుకూడ అధ్యక్షుడే ఉపపాదించెను. ఇవన్నియును ఆమోదింపబడెను.

ప్రపంచయుద్ధ తీర్మానము

ప్రపంచయుద్ధమున భారతీయులు పాల్గొనగూడదను తీర్మానమును నెహ్రూగా రుపపాదించిరి. కృపాలినీగారనువదించిరి. (౧) "ఇండియాదేశ సంరక్షణకుతగిన యేర్పాటులను చేయుటకు ప్రవీణులసంఘము నేర్పరుపవలెను." (౨) "యుద్ధముకలిగినచో స్వరాజ్యమును బడయుటకు భారతీయులు దానినుపయోగించుకొనవలెను."అని సూచించుసవరణ లుపపాదింపబడెను. ఈ సవరణ లనవసరమని డాక్టరు అష్రపుగారు నుడివిరి "ఈసవరణ అవశ్యకమయేమియును కనబడదు. ఈతీర్మానము ఆమోదింపబడినంత మాత్రమున యుద్ధముజరుగకుండ మనము చేయజాలము. యుద్ధము తటస్థించునెడల దానినెట్టుల ప్రతిఘటించవలెనను విషయమునుగూర్చి ఆలోచించుటకిది తగిన సమయము కాదు. బ్రిటిషు సామ్రాజ్యవాదులకు [illegible] చాల అధికము [illegible] కాని మనదేశ [illegible] విషయమును యీ తీర్మానము [illegible] ది."అని నెహ్రూగారు [illegible] సవరణలు [illegible] కొనబడెను. తీర్మాన మామోదింపబడెను.

భారతరాజ్యాంగ [illegible] డి ప్రత్యేకించబడిన ప్రదేశములనుగూర్చిన తీర్మానము[illegible]

చన్పలేకుండ ఆమోదింపబడెను. తరువాత సభ్యులు ఉపాహారములకు లేచిరి.

ఫెడరేషను తీర్మానము

ఉపాహారముల అనంతరము మరల సభజరిగినది. అపుడు [illegible] ఫెడరేషను [illegible] తీర్మానము నుపపాదించిరి. దానిని [illegible] బలపరచిరి. కొన్ని సవరణలు ప్రతిపాదింపబడెను.

"ఈసవరణలన్నియు అనవసరమైనవి. తీర్మానములోని వాక్యములను బాగుగా చదివినచో యీ విషయము స్పష్టముకాగలదు"అని డాక్టరు [illegible] గారనిరి.

శ్రీమతి [illegible] సవరణను [illegible] బలపరచిరి.

"ఫెడరలు అసెంబ్లీకి ప్రతినిధుల నెన్నుకొనటలో సంస్థానప్రజలకెట్టి హక్కునులేదు." అని తీర్మానములో తెలుపబడెను. [illegible] కాంగ్రెసు [illegible] ఫెడరేషను నామోదించెదరను [illegible] బ్రిటిషు ప్రభుత్వమువారికి కలుగ [illegible] కాంగ్రెసు [illegible] సంఘమువారి ఉద్దేశమిది కాదు. [illegible] సంస్థానముల ప్రజలకిచ్చునంతమాత్రమున కాంగ్రెసువారు ఫెడరేషను నంగీకరింపరు, [illegible] స్పష్ట పరచవలెను. [illegible] బ్రిటిష్ రాజనీతిజ్ఞులు [illegible] కాంగ్రెసువారు [illegible] మసాని గారు నుడివిరి. [illegible] సామ్రాజ్య తత్వమును ప్రతి[illegible] ఫెడరేషను ప్రతిఘటించుటకు [illegible] తగిన యేర్పాటులను [illegible] [illegible] గాని [illegible] ఫెడరేషను ప్రతిఘటించ [illegible] రాయబారము [illegible] ఒత్తిడి [illegible] ను ప్రతిఘటించ [illegible] టను సామాన్యప్రజల [illegible] జరుగవలెను [illegible] (౩) "సంస్థాన [illegible] అని స్పష్టముగా [illegible] ఫెడరేషను [illegible] చదలదినకర్ [illegible] మను [illegible] నవలెననియు [illegible] రాజ్యాంగ [illegible] మనము [illegible] స్వాతంత్ర్యము [illegible] బ్రిటిషు [illegible] సామ్రాజ్యవాదుల [illegible] స్థానాధిపతులు [illegible] ప్రజలు బాధ్యులు కావలెను. [illegible] సంస్థానముల వారును బ్రిటిషు [illegible] ఫెడరేషను యేర్పాటు [illegible] నిధానములు [illegible] సంస్థానాధిపతుల [illegible] జోక్యము మరింత అధికమగును."[illegible]

జాతీయ దృక్పథం మార్చడానికి నూతనరాజ్యాంగాన్ని
విధ్వంసము చేయడానికి పూనుకొన్న

కాంగ్రెసుమంత్రుల కార్యక్రమం

జాతీయచరిత్రలో నూతనశకం ఆరంభమైంది

నిషేధాజ్ఞకు గురిఅయిన గాంధీటోపి,
జాతీయపతాకం అధికార చిహ్నంగా మారింది

— మాగంటి బాపినీడు

జాతీయాభివృద్ధికి రాష్ట్రీయ కాంగ్రెసు ప్రభుత్వాలు ఎంతవరకు సాయపడ్డవని ఇటు కాంగ్రెసువారు అటు ఇతరులు కూడా ఉపన్యాసాల ద్వారా, వార్తాపత్రికల ద్వారా వ్యాఖ్యాన పరంపరలు సాగిస్తున్నారు.

కాంగ్రెసులోనే కొన్ని భాగాలవారు— అంటే, సోషలిస్టులు, కిసానులు— కాంగ్రెసు మంత్రాంగాలు ఎన్నికల ప్రణాళికలోని కార్యక్రమాన్ని నెరవేర్చటంలేదని ప్రకటిస్తున్నారు.

అందుచేత విషయపరిశీలన చేసి, వీరు చేస్తూన్న ప్రకటనలలోని సత్యాసత్యాల్ని నిర్ణయించవలసిన అవసరం కలిగింది ఇప్పుడు.

కాంగ్రెసు మంత్రులు చేకూర్చగలిగిన లాభాన్ని పరిశీలించాలంటే పదవిస్వీకారానికి ముందు, తరువాత పరిస్థితులనుకూడా సమగ్రంగా తెలుసుకోవాలి.

*

త్రివర్ణపతాక చరిత్రకు కారణభూతమైన కాంగ్రెసు ఒకనాటికి ప్రభుత్వసంస్థగా పనిచేయడం ప్రారంభించింది.

నూతన రాజ్యాంగాన్ని విధ్వంసంచేయడానికీ, ఎన్నికల ప్రణాళికలో సూచించిన కార్యక్రమాన్ని కొనసాగించడానికీ, రైతుజనసమ్మేళనం చేసిన తీర్మానాన్ని నిర్వహించడానికీ, దుర్భరశాసనాలన్నిటినీ రద్దుచేయించడానికీ, మద్యపాననిషేధ కార్యక్రమం సాగించడానికీ, జీతాలు తగ్గించడానికీ, వ్యవసాయోత్పత్తులమీద పన్ను విధించడానికీ, భూమిశిస్తులు తగ్గించడానికీ, రైతు ఋణబాధా నివారణోపాయాలను ఏర్పాటుచేయడానికీ, కార్మికుల సమస్యలను పరిష్కరించడానికీ మేము శాసనసభల్లో ప్రవేశించాము.

ఏడు రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారంలో వున్నప్పటికీ, ఏడు రాష్ట్రాలలో ప్రజలకోసం పాటుపడే నిర్మాణమున్న మంత్రాంగాలు పనిచేస్తున్నప్పటికీ, ఆమంత్రులు స్వేచ్ఛగా పనిచేయడానికి కొన్ని ఆటంకాలు కలుగుతున్నాయి.

ఆ ఆటంకాలన్నీ నూతన రాజ్యాంగంతో పాటు స్వాభావసిద్ధంగా వచ్చినవే!

ప్రజాదరణకు వీసమాత్రం నోచని చట్టం క్రింద మంత్రులు పనిచేయవలసి వచ్చింది.

బాధ్యతలను నిర్వహించడంలో మంత్రులు ప్రతి విషయ సంఘటనలను ఎదుర్కొనవలసి వస్తున్నది.

ఎన్ని నిబంధనలు వున్నప్పటికీ, ఎన్ని చిక్కులు వస్తున్నప్పటికీ, కాంగ్రెసు జాతీయాభివృద్ధికి మంత్రివర్గాలు ఏవిధంగా తోడ్పడింది తెలుసుకుందాము.

*

వివిధపక్షాల పోటి

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వివిధ ప్రణాళికలతో, వివిధపక్షాలవారూ వివిధవాగ్దానాలతో పోటీచేశారు. ఇల్లా ఎన్నికలు జరగడం హిందూదేశచరిత్రలో ఇదే ప్రప్రథమం.

నూతన ఇండియాలో చట్టాన్ని విధ్వంసం చేయడానికి జాతీయ కేంద్రసంస్థ తగిన బాధ్యత వహించి కార్యక్రమాన్ని నిర్ణయిస్తున్నది.

భారతదేశ సర్వస్వమూ ఒకే దేశమనీ, ఒకే జాతియనీ దేశంఅంతా ఒకేకార్యక్రమం అనుసరించవలసి వుంటుందనీ మాలో విశాలభావాలను పెంపొందచేసి, జాతీయ ఐకమత్యంచేకూర్చడానికి ఎంతో సాయపడ్డది ఆ కేంద్రసంస్థ.

కాంగ్రెసు పరిపాలన ఏర్పడ్డ ఏడురాష్ట్రాలలో ఇదివరకు అమలులోవున్న ప్రభుత్వవిధానమూ, ప్రభుత్వఆశయాలు ప్రజాదృక్పథమూ పూర్తిగ మారిపోయాయి.

జాతీయచరిత్రలో నూతనశకం ఆరంభమైన దన్నమాట! కాంగ్రెసులోమంత్రులమీద ప్రజలలో అఖండ భక్తివిశ్వాసాలు ఏర్పడ్డాయి.

ఒకనాటి శాసనధిక్కారులు నేడు శాసననిర్మాతలుగా మారిపోయారు.

> ఈ వ్యాసాన్ని శ్రీ బాపినీడుగారు అమృతబజారుపత్రిక కాంగ్రెసు సంచికకు వ్రాసి, ప్రజామిత్ర పత్రిక కొసగారు. దాన్ని మేము కృతజ్ఞతా పూర్వకంగా "ప్రజామిత్ర" నుండి స్వీకరిస్తున్నాము.

మొన్న మొన్నటివరకూ మెజస్ట్రీట్ల దండనాధికారాలకు బాధపడుతున్న నాయకులు ప్రస్తుతం మెజస్ట్రీట్లమీద అధికారం చెలాయిస్తున్నారు. ఒకానొకప్పుడు కారాగారశిక్ష అనుభవించిన జాతీయనాయకులు ఈనాడు ఖైదీలుగావున్నవారి క్షేమసమాచారాలు విచారించడానికి తగినఅవకాశం, అధికారం చేకూర్చుకున్నారు.

ఒకప్పుడు నిషేధాజ్ఞకు గురిఅయిన గాంధీటోపీ జాతీయ త్రివర్ణపతాకమూ ఇప్పుడు అదరణలాంఛనంగా మారిపోయినవి.

దేశభక్తిలో నిగ్గుతేలిన నాయకులు ప్రభుత్వవ్యవహారాలు నడుపుతున్నారు.

మూడవతరగతిలో ప్రయాణం చేయడంవల్లా, జనసామాన్యంతో కలిసిమెలిసి ప్రవర్తించడం వల్లా మంత్రులంటే ప్రజలలో సాదరాభిప్రాయం ఏర్పడ్డది.

నీల్ శిలా విగ్రహాన్ని తీసివెయ్యడంచేతా, రాజకీయఖైదీలందరినీ విడుదల చేయడంచేతా, పత్రికల ధరావతులు తిరిగి ఇచ్చివెయ్యడంచేతా కాంగ్రెసుపట్ల ప్రజాదృక్పథంలో విపరీతమైన మార్పు కలిగింది.

ఇక పోతే జాతీయగీతం "వందేమాతరం" విషయం... కొన్ని సంవత్సరాలక్రితంవరకు ప్రభుత్వంవారి నిషేధాజ్ఞకు గురిఅయిన ఈ జాతీయగీతం ప్రజలకు ఈనాడు అధికార సూచకంగానూ ఆవేశ హేతువుగానూ పరిణమించింది.

"వందేమాతరం" అనే జాతీయ గీతాన్ని ఉచ్చరిస్తూ మాతృభూమికి పురుషులు, స్త్రీలు అనేకమంది ప్రాణాలను సైతం అర్పించారు.

*

ఈ జాతీయగీతంకంటే కూడా విచిత్రమయిన విషయం మరొకటివుంది

చొక్కా గాని తలకు టోపీ గాని ధరించని నాయకుణ్ని అసెంబ్లీ స్పీకర్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నాము.

కాంగ్రెసు మంత్రివర్గంమీద ప్రజాసామాన్యంలో సాదరాభిప్రాయం ఏర్పడ్డానికి ఇది కూడా కొంతవరకు కారణం.

జాతీయసౌభాగ్యాన్ని అభివృద్ధి పరచుకోడానికి ప్రజాదృక్పథంలో మార్పుసాధించడం మాత్రం సాయపడ్డంకాదా? నేడు ప్రజల ఆశయాలలోనే మార్పువచ్చిందని చెప్పవచ్చు.

శాసనసభా సమావేశాల్లో వివిధబిల్లులమీద మంత్రులు ఇస్తూవున్న ఉపన్యాసాలవల్లనే ఈ మార్పు స్పష్టపడుతుంది.

ఆ ఉపన్యాసాలు దాస్యపూర్వకంగా గాని ప్రార్థనాపూర్వకంగా గాని లేవు వాటిలో ఎక్కడచూసినా స్వాతంత్ర్యం, వ్యక్తిత్వం, హక్కులు మొదలైనవి మాత్రమే కనబడుతున్నాయి.

*

శక్తిసామర్థ్యాలు

కాంగ్రెసు శాసనసభ్యు లందరూ పార్టీ కట్టుబాట్లను చక్కగానే ఆచరిస్తున్నారు.

కాంగ్రెసు మంత్రులూ, పార్లమెంటరీ కార్యదర్శులూ ఎంతెంతో దూరానవున్న గ్రామాలలోసైతం పర్యటనం సాగించి విషయ వ్యాపనచేసి, అక్కడి విశేషాలను, ప్రజలకష్టసుఖాలను స్వయంగా తెలుసుకుంటున్నారు. దీనివల్ల కాంగ్రెసువారు స్వాతంత్ర్య యోధులేగాక, సమర్థులైన పాలనాకర్తలని కూడ స్పష్టమవుతుంది.

అందుచేత మన శక్తిసామర్థ్యాలు ప్రజాబాహుళ్యానికి, పాశ్చాత్యులకుకూడా సమగ్రంగా అవగాహన అయివుంటాయి.

*

అఖిల భారత కాంగ్రెసు కమిటీవారు నిర్ణయించిన పార్లమెంటరీ కార్యక్రమం ప్రకారం వెంటనే ఎన్నికల ప్రణాళికను నెరవేర్చడానికి పూనుకున్నాము. ఏడురాష్ట్రాలలోనూ కరాచీ తీర్మానాన్ని అనుసరించి జీతాలను తగ్గించాము. రాజకీయఖైదీలు విడుదలైనారు. పత్రికల ధరావతులను తిరిగి ఇచ్చివేశాము. వ్యక్తులమీద సంస్థలమీదా వున్న నిషేధాజ్ఞలను తొలగించివేశాము. నిషేధించిన పత్రికలను పునరుద్ధరించాము. రైతు ఋణబాధా నివారణకు ఏర్పాట్లు చేశాము.

స్థానిక సంస్థలలో నామినేషన్లు వుండకూడదని ఏడురాష్ట్రాలలో రద్దుచేసివేశాము.

ఏడురాష్ట్రాల పరిస్థితులను చక్కగా పరిశీలించి, ఏరాష్ట్రానికి ఏసమస్యలు ప్రథానమైనవో వాటి నన్నిటిని పరిష్కరింప పూనుకున్నవి. కాంగ్రెసు ప్రభుత్వాలు, కార్మికశాసన నిర్మాణానికి పూనుకొని బొంబాయి ప్రభుత్వంవారు ముందంజ వేశారు. జీతంతో సెలవు, ఇన్సూరెన్సు మొదలైన హక్కులన్నీ పారిశ్రామిక కార్మికులకు ఈశాసనంద్వారా చేకూరుతవి. వార్షిక విధులు అనవసరమనీ, ఇవ్వకూడదనీ బొంబాయి ప్రభుత్వంవారు తీర్మానించి శ్లాఘాపాత్రులైనారు.

ప్రాశేషణమీద నేరస్తులను వదలివేయడం బొంబాయి ప్రభుత్వంవారు చేసిన ఘనకార్యాలలో మరీ కొనియాడ తగిన విషయం. ఇలాంటి సంస్కరణ జరగడం భారతదేశంలో ఇదే ప్రప్రథమం. సత్యాగ్రహం రోజుల్లో శిస్తులు కట్టనందుకు ప్రభుత్వంవారు వశపరచుకున్న భూముల నన్నిటినీ తిరిగి ఇచ్చివేశారు.

సంయుక్తరాష్ట్రాలు

సంయుక్తరాష్ట్రాల కాంగ్రెసు ప్రభుత్వం పదివేల గ్రామాలలో గ్రామపునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈకార్యక్రమం క్రింద ౧౦ మంది డివిజనల్ సూపర్నెంట్లూ ౪౦ మంది ఇన్స్పెక్టర్లూ పని చేస్తున్నారు.

ఒక్కొక్క ఫీల్డువర్కర్ ౧౦ గ్రామాలమీద అజ్మాయిషీ చేస్తాడు. అల్లా నిర్దేశించిన పాటలలో అన్నిపూట్లు పూర్తిచెయ్యాలి. గ్రామపంచాయతీలు, పఠన మందిరాలు, ప్రచార గ్రంథాలయాలు, స్థాపించడం సేవాదళంమొదలైన ఇతర బాలభట సంఘాలను అభివృద్ధి చేయడం మొదలైన కార్యక్రమంకూడ జరుగుతుంది. ఈ ఉద్యమాన్ని కొనసాగించడానికి ౮ లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

*

(౩వ పేజీ చూడుడు)

సంస్కృత వాఙ్మయప్రియులకు మనవి

మద్రాసు విద్యాపీఠము పక్షమున ఒక బృహత్సూచీగ్రంథము (Catalogus Catalogorum) ముద్రించుచున్నారు. ముద్రణ ప్రారంభమైనది. అయినను పూర్తి అగుటకు ఇంకను ఇంచుమించు ఆరుమాసాలు పట్టవచ్చును. బృహత్సూచీగ్రంథము చాల గొప్పగ్రంథముగా నుండును. దీనిని మహా మహోపాధ్యాయులను ఆచార్యులునగు యస్. కుప్పస్వామిశాస్త్రిగారు ఎం.ఏ.ఐ.ఇ.యస్. సంపాదకులుగా నియుక్తులై పనిచేయుచున్నారు. ఈగ్రంథములో ముద్రితా ముద్రిత గ్రంథములపట్టికలు, గ్రంథకర్తలపేరు, వానివివరములు మున్నగునవి ముద్రింపబడును. అకారాదిగా సంస్కృతలిపిలో గ్రంథకర్తలపేరులు, గ్రంథములపేరులు ముద్రించి ఆ వివరణ సర్వ ప్రపంచోపయోగార్థము ఇంగ్లీషులో ముద్రించుచున్నారు. నిజాంరాష్ట్రాంధ్ర భాగమందలి పండితులు ఈగ్రంథమునకు తోడ్పడుట చాల అవసరము. ఎవ్వరెవ్వరి వద్దగాని, ఎవ్వరెవ్వరి స్నేహితులవద్దగాని, సంస్థలవద్దగాని ముద్రిత గ్రంథములుకలవో ఆపట్టీని, గ్రంథముల పేరు, గ్రంథమందలివిషయములు, గ్రంథకర్తపేరు, గ్రంథకర్త ఏప్రాంతీయుడు, ఏకాలమువాడు, గ్రంథమునమగ్రమా, అసమగ్రమా, ముద్రితమా, అముద్రితమా ముద్రితమైన ఎచ్చటద్యోను, ఎచ్చట లభ్యమగును, ఈ వివరాలను తెలుపగలరు. ముద్రితవిషయములో సుప్రసిద్ధములగు కాళిదాసాదుల గ్రంథాలపేరులియ్య పనిలేదు. కాని స్థానిక మాహాత్మ్యములు, స్థానికముగా ముద్రణమై అన్యత్రలభ్యముగాని కావ్యాదుల, శాస్త్రీముల, పట్టీలుమాత్రమే తెలుపగలరు. పై వివరములు ఒకమాసములోపల గోలకొండపత్రికా కార్యాలయములో నాకుచేరునట్లుగాని లేక మద్రాసుయూనివర్సిటీలో క్యాటలాగస్ క్యాటలాగోరం సంపాదకులగు శ్రీ యస్. కుప్పస్వామి శాస్త్రిగారికిగాని పంపగలరని ప్రార్థన. నాకు పంపిన నేను పై వారి కందునట్లుగా ప్రేషకులనామము, విలాసములు తెలుపుచు పంపుకొనగలను. గ్రంథములు కేవలము సంస్కృతములి గానే యుండవలెను. సంస్కృతమూలము ఆంధ్రటీకాదులు కలవికూడ తెలుపవచ్చును. పండితులందరు నిస్పృహతో తూష్ణీంభావముతో కూర్చుని గీర్వాణవాణీ సేవాఫలమునుండి దూరులు కాకుందురుగాక. యని విన్నవించు కొనుచున్నాను.

సురవరము ప్రతాపరెడ్డి

త్వరపడాలి! త్వరపడాలి!!

సామ్రాజ్యవాదుల దుర్నయాలు నిరోధించగల

సోషలిజాన్ని గూర్చి

తెలుసుకోవాలంటే 'విశ్వసాహిత్యమాల'కు వ్రాయండి

ఫాసిజం: కమ్యూనిజం: స్త్రీలు	0-4 0
సందేశం (గోర్కి)	0-2-0
సోషలిజం ఎందుకు? (జయప్రకాశ్)	1-0-0
సమిష్టి వ్యవసాయపద్ధతి	0-1 0
నారప్పయాత్ర (నిత్యనారాయణ్)	0-8-0
సోవియటు కమ్యూనిజం (వెబ్)	0-6-0
రష్యావిప్లవం (లెనిన్ రచన)	0-6-0

తెలుగుభాషలో అభివాద గ్రంథాలేవి కావలసినా మాకు వ్రాయండి.

విశ్వసాహిత్యమాల
మురంకండ.
(Via) అంబాజీపేట,
తూర్పుగోదావరిజిల్లా.

హిందువుల పండుగలు

ద్వితీయ ముద్రణము-సచిత్రము.
ఒక వారములలో వెలుపడును.
అచ్చులోనున్నది.........అనేకనూతన విషయములు చేర్చబడినవి.

మేనేజరు
గోలకొండ పత్రిక.

జాగ్రతగల ప్రయాణికుడు బాధ్యతనువహింపడు

ప్రయాణముచేయునప్పుడు రొక్కమును వెంటనుంచుకొనుట బాధాకరమును అపాయకరమునునైయున్నది. నిర్విచారముగా ప్రయాణము చేయదలచినయెడల

సెంట్రల్ బ్యాంకుయొక్క
ట్రావెలర్సు చెక్కులను ఉపయోగింపుడు

అవి:—
1. నష్టముకలుగకుండ కాపాడును.
2. రొక్కముకంటె సులభముగా తీసికొనిపోవచ్చును.
3. 25,50 100 రూపాయలు మొత్తములలో దొరకును.
4. హెడ్డాఫీసులోను ముఖ్యమైన బ్రాంచీలలోను దొరకును. ఏబ్రాంచిలోనైనను నగదు చేసికొనవచ్చును.

GODREJ
"CHAVI" BRAND
LIMDA OIL SOAP
FOR BEAUTIFUL AND HEALTHY Complexion
GODREJ LIMDA OIL TOILET SOAP
గాడ్రెజ్
లిండా ఆయిల్ సబ్బులు
చర్మరోగముల నివార్చలించు మేలైన వేపనూనెతో తయారుచేయబడినవి. చాలపరిశుభ్రమైననూనెతో తయారైనందున యిదివరకున్న రకములన్నిటికంటె భిన్నమైనది.
ముఖ్యగమనింపు:— నమ్మకముకొరకు "చావీ" మార్కు చూడుడు.
SOLE AGENTS: NADIRSHAW PRINTER
Factory: GODREJ

అన్ని జ్వరములకు
బాట్లివాలా ఎగ్స్‌మిక్స్చర్
మరియు మాత్రలు
అమ్మకమునకుసర్వాధికారముపొందిన ఏజంట్లు:—
పి. యం. బాట్లివాలా అండుకో
అన్నిమందులషాపులలోను దొరకును. స్ట్రీట్, బొంబాయి ౨.
Telegraphic Address: 'Ligature'



నోటు:— ఉత్తర ప్రత్యుత్తరములకు జవాబుకొరకు ఒక అణా టిక్కెటు పంపవలసినది.

పతంగేబ్రదర్సు

స్త్రీపురుషులకు, బాలబాలికలకు పలురకములలో
వివిధసైజులందు కుట్టిన బట్టలు దొరకును.

నోటు:— ఏజంట్లకు మంచి కమీషను యివ్వబడును.

సాలార్ జంగ్ బిల్డింగ్సు
హైదాబాదు-దక్కన్.

బ్రాంచి
గవర్నమెంటు బిల్డింగు నం ౨౧ పురాన జైలుబజారు
సికింద్రాబాదు.

ఏషియాటిక్ ఇన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్,
బొంబాయి
(స్థాపితము 1910)

అమలులోవున్న భీమాలు	రు. 300,000,00 మించినవి
ఆస్తులు	,, 50,000.00 మించినవి
చెల్లించిన క్లైములు	,, 29,000,00 మించినవి
బోనసు (హెచ్చుయైన సంవత్సరమునకు)	15 (ఎండోమెంటు పద్ధతిపై) 20 (యావజ్జీవిత పద్ధతిపైన)

అభివృద్ధిచెందిన యీ స్వదేశీసంస్థయందు పాల్గొన కోరుచున్నాము.
పాలసీదారులకు, ఏజంట్లకును సరళమైన పద్ధతులు
వరంగల్లు, హనుమకొండ, సికింద్రాబాదు, హైద్రాబాదులలో ఏజంట్లు కావలెను.
వివరములకు యీక్రింది అడ్రసులకు వ్రాయుడు
యస్. వి. చలపతిరావు పంతులుగారు   లేక   డి. వి. సుబ్బారావు బి. ఏ.
బ్రాంచిమేనేజరు గుంటూరు   ఆర్గనైజరు, ఖమ్మంమెట్టు.

ఆయుర్వేద ఆశ్రమ ఫార్మసీ, లిమిటెడ్
అహమదనగరు

సలహావైద్యులు:— వైద్య పండిత గంగాధర శాస్త్రి గోసె-

రక్తదోషాంతకము
[రిజిష్టర్డు]

సీసా ౧ కి ౧రూపాయిక్లార్లు   మహసూలుఖర్చుగాక

ఔషధము రక్తమును శుద్ధిచేయుటకు లాభకారి. ప్రవృత్తులు మంచిగాఅగును. మూత్రము నిరాటంకముగా వెడలును. జీర్ణశక్తి కలిగించును. శరీరమునెల్లప్పుడు ఆరోగ్యముగ నుంచును. ఈఔషధము బాలురు, యువకులు, వృద్ధులెల్లరును ఉపయోగించిన లాభముచేకూరును. గోకుడు, గజకర్ణి, పేడి, ఉపదంశము, నెత్తురు చెడిపోవుట, సెగ, మొదలగు అన్నివిధములైన అంటురోగములకు అమృతమువంటిది. మీరు ఒక సీసానువాడిన మీకేవిశదము కాగలదు.

ఆయుర్వేదపు అన్నివిధములైన తృప్తికరమైనఔషధములు దొరుకును.

నిజాంరాష్ట్రమునకు ప్రతిచోట ఏజంట్లుకావలెను

౧వ శాఖ	౩వ శాఖ
ఆయుర్వేద ఔషధాలయం	ధూపాయి గేటుకోడు
కార్యాలియబాడి పూనా నం. ౨	అమరావతి (బీరారు)
౨వ శాఖ	౪వ శాఖ
౧౨ కాండేవాడి గోమ	మల్లేపల్లిబజారు, బస్ స్టాండు
గిర్గాం బొంబాయి నం. ౪	హైదరాబాదు – దక్కన్.

Sahara Prophylactic Brush
MADE IN ENGLAND PURE BRISTLE Price As.4

MILLIONS THRILLED BY MODERNIZED TOOTH BRUSH

కాంగ్రెసుమంత్రుల కార్యక్రమము

[౨వ పేజి తరువాయి]

బీహారు రాష్ట్రము

భూమి శిస్తువిధానాన్ని సంస్కరించడానికీ, వ్యవసాయ ఫలసాయాలమీద పన్ను విధించడానికీ, బీహారుప్రభుత్వంవారు ఇదివరకే పూనుకున్నారు. మెనెన్సి బిలుకూడా ప్రారంభించారు.

కాబట్టి, మంత్రులు జాతీయాభివృద్ధి చేయుట్లో దానికి విధి విరామం లేకుండా ఏవిధంగా నివారణోపాయాలను సాధించుచున్నదీ దీనివల్లనే స్పష్టమవుతుంది.

ఇకపోతే మద్రాసు రాష్ట్రం సంగతి. ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడానికి శక్తిలోలది మేముకూడా పాటుపడ్డాము.

రాజకీయ ఖైదీల సందరిణీ— మొప్లా తిరుగుబాటులో, మద్రాసు కుట్రకేసులో అరెస్టయినవారిని సైతం – విడుదలచేశాము.

ఇప్పటికి ముప్ఫయి సంవత్సరాలనుంచి అమలులోవున్న మొప్లా ఔట్రేజెస్ ఆక్టును తొలగించివేశాము.

శాసనోల్లంఘనోద్యమంలో ఉద్యోగాలను కోల్పోయిన గ్రామోద్యోగులకు తిరిగి ఉద్యోగాలు ఇచ్చే సమస్యనుగురించి ఆలోచిస్తున్నాము. ఇంతేగాక ఖాదీ ప్రొటక్షన్ ఆక్టు, సేల్ అఫ్ క్లాత్ ఆక్టు మొదలయినవి వచ్చాయి. స్వదేశ పరిశ్రమలను ప్రోత్సహించటానికి, ప్రభుత్వోద్యోగులు స్వదేశవస్తువులనే కొనాలని జి. ఓ. సైతం ప్యాసైంది.

*

పోయిన శాసన సభల ఎన్నికలలో జమీందార్లు, వారి అనుచర వర్గం ఓడి పోయినారు.

అందుచేత జమీందారి ఇలాకా వోటర్లకు సైతం కాంగ్రెసు ఉద్యమంలో మంచి విశ్వాసం ఏర్పడ్డది. వారు జమీందారి విధానాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారుకూడాను. జమీందారి రైతుల పరిస్థితులను— శిస్తువసూలు, శిస్తు నిర్ణయం, సర్వే మొదలైన ఇతర హక్కులు, ఇబ్బందులు మొదలైనవి, పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాము.

ఆకమిటీ ఇంతవరకు విశాఖపట్టణం, రాజమండ్రీలలో రెండువిచారణలు జరిపింది.

రెండుచోట్లా కలిపి ౧౮౩మంది సాక్షులను విచారించింది. వీరిలో ౧౫౩ మంది రైతుల పక్షమే సాక్ష్యంచెప్పారు. మిగిలినవారు మాత్రం జమీందారుల తరఫునా, భూఖామందుల తరఫునా సాక్ష్యమిచ్చారు.

విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాలలో వున్న ముఖ్యమైన ఎస్టేట్లలో— విజయనగరం, బొబ్బిలి పిఠాపురం, చెముడు, చల్లపల్లి మొదలైనవి కూడా—విచారణ పూర్తి అయింది. రేపు ఎస్టేట్లను కూడా చేశారు.

*

మద్యపాన నిషేధం

సహాయ నిరాకరణోద్యం ప్రారంభించినప్పటినుంచీ కూడ మద్యపాన నిషేధ కార్యక్రమాన్ని కాంగ్రెసుసంస్థ ప్రభావసంకల్పంగా పెట్టుకున్నది. వేలకు వేలు స్త్రీలు, పురుషులు కల్లు దుకాణాలవద్ద పికెటింగు జరిపి దెబ్బలు తిని కారాగార శిక్ష అనుభవించారు. మద్యపాననిషేధ కార్యక్రమం ప్రవేశపెట్టవలసిందని కాంగ్రెసు వర్కింగు కమిటీ చేసిన సూచన ప్రకారం మద్రాసుప్రభుత్వం ముందంజవేసి జయప్రదంగా సాగిస్తున్నది.

ప్రస్తుతం ఈకార్యక్రమం ౭౦౦౦ చదరపు మైళ్లలో అంటే, ౧౫ వేల గ్రామాలలో— సాగుతున్నది. దీనివల్ల ప్రభుత్వానికివచ్చేర ౫౧ లక్షల రూపాయల ఆదాయంలో ౫౧లక్షలు పోతవన్నమాట.

*

జైలు సంస్కరణలు

జైళ్ల సంస్కరణ విషయమై ఆలోచనలు జరుగుతున్నవి.

ఖైదీలకు ప్రస్తుతం మజ్జిగ ఇస్తున్నారు.

ఇకమీద ప్రావిన్షియల్ సర్వీసులో చేరే ఉద్యోగస్థులకు క్రొత్త స్కేళ్లు నిర్ణయమైనవి. రైతుల ఋణ నివారణార్థం ఒకబిల్లును ప్రవేశపెట్టి ఎన్నికలవాగ్దానాన్ని నెరవేర్చడమైంది.

ఈబిల్లు చర్చలలో ఎంత ప్రాతికూల్యం వున్నప్పటికీ నెగ్గినది వ్యవసాయదారుడికిదుర్భర ఋణబాధ తొలగిపోయినది.

ఒక్క— వ్యవసాయసంబంధమైన ఋణాలకే ఈబిల్లు వర్తిస్తుంది. జాయింటు సెలెక్టు కమిటీ వారుచేసిన సవరణల ప్రకారం రైతుకు ఈక్రింది సదుపాయాలు చేకూరుతవి:

వడ్డీ విపరీతంగా పెరిగిపోయిన బాకీలలో అసలు చెల్లుబోతుంది; ౧౯౩౨ అక్టోబరు ౧వ తేదీకి పూర్వం చేసిన బాకీలమీద వడ్డీపూర్తిగా రద్దవుతుంది; ఆ తేదీతర్వాత తీసుకున్న అప్పుల మీద వడ్డీ నూటికి సంవత్సరానికి౫రూపాయలకంటె ఎక్కువ వుండడానికి వీల్లేదు.

ఇల్లాతగ్గిపోయి నిల్వవున్న బాకీలకుఇకమీద నూటికిరు౩లు వడ్డీమాత్రమేఇయ్యాలి.౧౯౩౮ ౧౯౩౭ ఫసలీలకు ఇవ్వవలసిన బకాయిలు చెల్లిస్తే చాలు, రైతులుభూస్వాములకు ఇవ్వవలసినబాకీ పోయినట్లే! ఇంత ప్రయోజనకరమైన బిల్లు ప్రతివారికీ తృప్తికరంగా వుండడం సంభవంకాదు.

ఎన్ని అటంకాలు కలిగినప్పటికీ బిల్లులో వున్న ప్రధాన అంశాలను వదిలిపెట్టలేదు.

కేవలం అప్పులమీదనే ఆధారపడి జీవనం చేసే ఆడవారికి ఈబిల్లు వర్తించదు.

*

వార్ధా విద్యావిధానం

వీటి అన్నిటికంటేప్రశంసార్హమైంది,ప్రధానమైనది, వార్ధా విద్యా విధానం.

కాంగ్రెసు పదవీ స్వీకారం చేయడంవల్ల చేకూరిన మహోపకారం, మహాత్ముడు సూచించిన విద్యా విధానాన్ని అమలుజరపడం!!

*

పైనసూచించిన అన్నిటికంటే ఏవిధంగానూ తీసిపోని మరొక అంశాన్నికూడ కాంగ్రెసు వారు చేశారు. ఇంతకుపూర్వం హరిజన వోటర్ల జాబితాలలో "రాముడు" "శంకడు" అని అగౌరవసూచకమైన అంత్యపదాలువుండేవి. ఇకమీద అల్లావుండకూడదని "రామయ్య" "శంకయ్య" అని వుండాలని ఉత్తర్వు చేశారు.

ఇంతేగాక హరిజనులకు ప్రాధాన్యమిచ్చి మూడు పర్తిశాన ఉద్యోగాలుకూడా వారికి ఇచ్చారు!!

*

పై విషయాలను చక్కగా గమనిస్తే కాంగ్రెసు మంత్రులు మాతృభూమి దాస్య విమోచనను ఏవిధంగా శ్రమపడుతున్నదీ విశదమవుతుంది.

కాంగ్రెసుసంస్థ చేసిన ఆజ్ఞను అనుసరించేమేము ఈఅధికారంస్వీకారం చేయగలిగామన్న విషయాన్ని పాఠకులు మరువకూడదు!

ఎన్నికల ప్రణాళికకు ఎన్నటికీ భంగం, మాతృభూమికి దాస్యవిమోచనం కలగాలంటే సంయుక్తపక్షం అత్యవసరం. నిర్మాణకార్యక్రమం సాగించడంవల్ల లాభంవుంది. కాని, నిర్మూల విధానానికి హేతువులైన వ్యాఖ్యానాలవల్ల ప్రయోజనంలేదు. మన పరమావధిని చేరలేము.

అన్నిపక్షాలవారు సహకారంతో పనిచేస్తే త్వరలోనే మన స్వరాజ్య పరమావధిని చేరగలుగుతాము.

—

బి. వి. ఆర్. రెడ్డిసిగార్
కంపెనీ; ఖమ్మంమెట్టు—నైజాం
వరంగల్ జిల్లా.

శ్రీ వెంకటేశ్వర మార్కుగల, కందుకూరు పొగాకుచే తయారుచేయబడిన, చుట్టలు, మరియు పొగాకురకములు దొరకగలవు. ఒకసారివాడినచో విశదము కాగలదు.

వివరములకు నేడే కార్డువ్రాయుడు.

కలరా   కలరా
భయములేదు   భీతిజెందకుడు
కలరాకు దివ్యౌషధము
విక్టర్ డ్రాప్సు మిమ్ము కాపాడగలదు.

గ్రహణి, అతిసారము, కలరా రక్తవిరేచనములు, కడుపుబ్బరములు అజీర్ణము వాంతిభేదులు మొదలగువాటిని తప్పక కుదుర్చును. రెండు మూడు మోతాదులు పుచ్చుకొనినచో కలరావలన కలుగు వాంతిభేదులుకట్టుకొనును. ఆనేకులు మావిక్టర్ డ్రాప్సును ఉపయోగించి ప్రాణముల కాపాడుకొని యోగ్యతాపత్రములనొసగియున్నారు. కలరావ్యాధులకు వాడబడుచుండు ఔషధములలోకెల్ల మావిక్టర్ డ్రాప్సు ప్రశస్తమైనదని డాక్టరులు పొగడియున్నారు. మరియు అన్ని వయసులవారికి నిర్భయముగా వాడవచ్చును.

సోల్ ఏజంట్లు: విక్టర్ అండు కో
పెద్దగడియారం హైద్రాబాద్ దక్కన్
దవాఖాన, విక్టర్ అండుకో
మల్లేపల్లిబజారు.

ZANDU
Pharmacuetical
Works Ltd., P. O. Box 5513, Bombay

ఆరోగ్యబలములకు
స్త్రీలు

జాండువారి
అశోకారిష్టను వాడదగును.
అధికసుమరోగములను
స్త్రీల ఇతర రోగములకును
నమ్మకముగ కుదుర్చును.

నూతనజీవనోత్సాహములకు

జాండువారి
కేసరీజీవన్ వాడుడు.
శరీరమున కంతటికివిక్రొత్తకళనిచ్చు
రుచ్యమైన పుష్టికరాహారము.

ఇది చాలవిలువగల వస్తువులతో తయారుచేయబడినది. గుణమునేగాక మంచి రుచియును, సువాసనయు గలిగి పలువురచే యోగ్యతాపత్రికలను బొందియున్నది. ½ తులము మొదలు 1 తులమువరకు దినమునకు 2పూటలు పాలతో సేవించిన మంచి వీర్యవృష్టిని, బలమును, ఉత్సాహమును, కలిగించును వ్యాధిగ్రస్తులై శరీరము కృశించియున్నవారికి వెంటనే రక్తమువృద్ధిచేసి మంచి దేహకాంతిని కలిగించును. క్షయవ్యాధికి చాల ముఖ్యమైనది. వృద్ధుల బలహీనతకు బాగుగా పనిచేయును.

జాండు ఫార్మస్యూటికల్ వర్క్సు, లిమిటెడ్, బొంబాయి ౪

నిజాంరాష్ట్రమునకు సోల్ఏజంట్లు:—
డి. జె. పారెఖ్ అండుకో,
జామ్యామసీదువద్ద, సికింద్రాబాదు (దక్కన్)

కాస్టోఫిన్: క్యాస్టర్ ఆయిల్ చాకొలేట్సు

ఆముదము త్రాగునప్పుడు పిల్లలకు ఎంతదుఃఖము కలుగును! ఇకముందుపిల్లలకు ఆముదము ఇయ్యవలసిన పనిలేదు. ఏలయనగా శాస్త్రజ్ఞులు ఆముదమునకు బదులుగా "క్యాస్టోఫిన్ క్యాస్టర్ అయిల్ చాకొలెట్సు" అను పేరుగల ఒక శ్రేష్ఠమైన పదార్థమునుసిద్ధముచేసియున్నారు.

నమ్మకమైన వీటిని పుచ్చుకొనుట మిఠాయివలె తియ్యగానుండును. సౌమ్యముగానుండియు, సంపూర్ణమగు గుణమును ఇచ్చునని డాక్టరులు, నర్సులు వీనిని పొగడియున్నారు: అవి చిన్నపిల్లలకు ఎట్లో పెద్దవారికికూడ అట్లే లాభప్రదములు. ఎప్పుడు ఒక సీసా దగ్గర యుంచుకొనవలెను.

ఏజంట్లు; కింగ్ అండుకో కెమిస్టు—హైద్రాబాదు-దక్కన్.

CASTOPHENE
CASTOR OIL CHOCOLATES

స్లేప్ ఐలెండ్

"సేరు కొన్ని లోట్రములను వాడితిని. అప్పటినుండియు శాశ్వతంగా బాధానివారణ కలిగినదని నిజముగ మీరు సంతసించగలరని తెలుపుదును.

ఈ జబ్బులకై సిలోనుదనుడు, ఇండియా యందుగల పలువుర డాక్టర్లవద్ద చికిత్స...కొని ఫలితములేయు కలుగలేదు."

10. సెంట్సుసాస్లీక్   మిసర్సు...
స్లేప్ ఐలెండ్-కొలంబో

వీర్యస్తంభనరసాయనము
గంటలు వీర్యము ఆగును

ఆనేక మూలికలు, విలువగల ద్రవ్యములచేతను తయారుకాబడిన, నీరసించియున్న వీర్యమును గట్టిపర్చి మాత్రములో పోవుట. అతి శీఘ్రస్ఖలనము అసి అసలు స్త్రీసంభోగమునందే పురుషునకు వచ్చునట్టి లింగము లావు, పొడవు, బలిష్ఠమునకలిగి స్త్రీనివాంఛితార్థములను తీర్చును. ౪-౫ గంటలవరకు, వీర్యపుష్టి కలుగు సమయమునందు తృప్తిగనిపొందవలెను సంభోగ సౌఖ్యము కలిగించి, స్త్రీ పురుషులకు ఆనందము కలిగించి సంతానప్రాప్తి నిచ్చును. ౧–౨ పూటలలోనే గుణము కానరాకపోతే మీరిచ్చిన రూపాయలు తిరిగి యిచ్చుటకు గ్యారంటి. మందు ౧౦ దినములకు ఒక డబ్బి రు ౫–౦–౦ వి.పి ఖర్చు ౦–౬–౦. కొంచెంగా విడిగా ఆర్డర్లుపంపగలిగిన దొరకును.

విజయ-పరీక్షించండి.   ...సికింద్రాబాదు.

The only Leading National Bi-weekly of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

[illegible]ED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA
The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12

HYDERABAD -DECCAN
Monday 12 St February 1938

Number 81

రాజకీయ ఖైదీ
ప్రజా శ్రేయము

రాష్ట్రీయ స్వపరిపాలన


సంయుక్త రాష్ట్ర గవర్నరుకు ప్రధాని పంతు లేఖ

లఖ్నో ఫిబ్రవరి ౧౬

సంయుక్త రాష్ట్రముల ప్రధానమంత్రి శ్రీ గోవిందవల్లభ పంతుగారు తమ పక్షమునను, సహచర మంత్రివర్గ పక్షమునను మంత్రిపదవులకు రాజీనామాల నొసగుచు గవర్నరుకు దిగువలేఖ వ్రాసిరి:—

ప్రియమైన సర్ హారి హేగు గారికి,

రాజకీయఖైదీల విడుదలగూర్చి మేము ఒసగిన సలహాను [illegible] తప్పదని మీరు రాజప్రతినిధిగారు ౧౨౬ (౫) దఫా ననుసరించి [illegible]



శ్రీ గోవిందవల్లభ పంతుగారు

ప్రభుత్వ ప్రకటన

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ పక్షమున ప్రధానకార్యదర్శి దిగువ ప్రకటన గావించిరి:—

"గతకొలదికాలముగా రాజకీయఖైదీల విషయమున కొంతకాలమునుండి మంత్రివర్గము వారు గవర్నరు గారితో సంప్రతించుచుండిరి. ఈ ఖైదీలు కొందరు దౌర్జన్య నేరములకై శిక్షింపబడిరి. సం|| రాష్ట్రమందు రాజకీయ ఖైదీలనబడు వారి విడుదల చేయు ప్రశ్న ప్రస్తుతమంత్రులు అధికారమునకు వచ్చినప్పటినుండి చర్చయందున్నది. ప్రారంభమునందే దౌర్జన్యరహితమగు రాజద్రోహనేరములకు శిక్షింపబడిన వారందరు విడుదల చేయబడిరి. తరువాత త్వరలోనే రాజకీయమగు దౌర్జన్య నేరములకు శిక్షింపబడినవారిని గూడ విడుదల చేయవలెనని మంత్రులనిరి. [illegible]

ఇంగ్లీషులో ఉన్నతవిద్యాభిలాష హెచ్చుచున్నది

నైజాంకాలేజీలో తావులేనివారు అలిఘడు, మదరాసు, పూనాలకు పోవుచున్నారు

నైజాంకాలేజి ప్రిన్సిపాలుగారి నివేదిక

వ్యాయామమునకంటె ముందు ఆహారసమస్య ముఖ్యము

మధ్యాహ్న భోజనములేని విద్యార్థులకు వ్యాయామముచే చెరుపు కూడ కలుగవచ్చును.

"విద్యార్థుల సంఖ్యను పూర్వము ౩౦౦ మట్టమునకే కట్టిపెట్టియుంచుటవలన అసంతృప్తి అధికము [illegible]

[illegible] అనేక బాలికలనుండి దరఖాస్తులుగూడ హెచ్చుచుండుటచే అందులో నూటికి ౫౦ మార్కులు అంతకంటె ఎక్కువ [illegible]

తల్లిదండ్రులకు, డాక్టరుకు, స్పెషలిస్టులకు [illegible] విద్యార్థుల సమాచారములు తెలుపబడెను. ఇది పూర్వసంవత్సరముకంటె [illegible] హెచ్చు కాని అంతకుపూర్వ సంవత్సరములో ఎంతో అంతే. ప్రతికణిలోపములు దోషములుగల వారల సంఖ్యలిట్లుండెను

దోషము	౧౯౩౪-౩౫	౧౯౩౫-౩౬	౧౯౩౬-౩౭
ఆహారలోపము	[illegible]	[illegible]	[illegible]
చూపుదోషము	౪౫.౫	[illegible]	[illegible]
దంతదోషము	[illegible]	౦	[illegible]
ముక్కు కంఠము మున్నగు వాటి దోషములు	౪.౫	౦	[illegible]

జూనియరు ఇంటర్మీడియేటులో

సగటు వయస్సు పూర్వసంవత్సరములో [illegible] ఏండ్ల ౫ నెలలనుండి [illegible] ఏండ్ల [illegible] నెలలకు తగ్గెను. సగటుఎత్తు పూర్వపు రెండేండ్లలోవలెనే ౫ అడుగుల ౫ అంగుళములుండెను. [illegible]

వ్యాయామము

[illegible]

Printed and Published by G. Ram[illegible] [illegible]ly at the Golkonda Power Press Hyderabad. Editor K Balakrishna Reddy